31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
బుధవారం మే 13 2026 పేజీలు 8

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 12 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి తిరునక్షత్రం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోత్తరం, పుష్పాభిషేకం, పత్రాభిషేకం, పలాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలు తిలకించి హనుమాన్ దండకం మరియు చాలీసా పారాయణం చేసి హారతి మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నిర్వహించారు. ఆలయ అర్చకుడు రమేశ్ నాగ రాజు దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వారిని గ్రామస్తులు, భక్తులు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. గత 45 ఏళ్లుగా -మిగతా 2లో











### -కన్నుల పండువగా జయంతి వేడుకలు
### -భారీగా తరలివచ్చిన భక్తులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12:** కొండ గట్టు కాషాయమయమైంది. జై శ్రీరామ్ నినాదా లతో గుట్టలు మార్మోగాయి. హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా భక్తులు, దీక్షా స్వాములు భారీగా తరలివచ్చారు. జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో మూడు రోజుల నుండి జరుగుతున్న హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. జయంతి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఇరుముడులతో స్వామిని దర్శించుకొని, మాల విరమణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంజన్నకు ఇష్టమైన మంగళవారం జయంతి కావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరారు. ఉచిత దర్శనానికి రెండు గంటలకు పైగా సమయం పట్టిందని భక్తులు తెలిపారు.

**అంజన్నకు ప్రత్యేక పూజలు...**

జయంతి సందర్భంగా అంతరాలయంలో స్వామివారిని తీరొక్క పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. భద్రాచలం నుండి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. ఆలయం ముందున్న యాగశాలలో ఉదయం తిరుమంజనము, ద్రావిడ -మిగతా 2లో

# కాషాయమైన కొండగట్టు



### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను
## వేగవంతంగా పూర్తి చేయాలి
### కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12:** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి మండల తహసీల్దార్ల తో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పురోగతి, ధాన్యం నిల్వలు, రవాణా, హమాలీలు, గన్నీ బ్యాగుల సరఫరా తదితర అంశాల పై అధికారులను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్న ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసర మైన మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు, క్ష ప్యాకెట్స్, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం లిఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి గోదాములకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు సమన్వయంతో పని చేసి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ప్రతి రోజు కొనుగోలు వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు.

### భక్తులకు ఇబ్బందులు
## కలగకుండా అన్ని చర్యలు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**
**-ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న పెద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు, మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలసి కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఉత్స వాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజం వుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచిం చారు. భక్తులకు తాగునీరు, మరుగు దొడ్లు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదే శించారు. అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, ఆర్డీవో పాల్గొన్నారు.

## తెలంగాణాలో మే 14 నుండి 21 వరకు తీవ్ర వడగాల్పుల హెచ్చరిక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు ఎండలు తీవ్రం కావడం తో ప్రజలు వేడిమి,ఉక్కపోతల తో ఇబ్బంది పడుతుండగా ఈ నెల 14 నుండి 21 వరకు దీర్ఘకాలిక " హీట్‌వేవ్" ఉండను న్నట్లు వాతావరణశాఖ హెచ్చరి కలు జారిచేసింది.ముఖ్యంగా జిల్లాల్లో పెద్దపెల్లి, జగిత్యాల,మంచిర్యాల,ఆదిలాబాద్, కరీంనగర్,భూపాలపల్లితోపాటు 19 జిల్లాల్లో తీవ్రమైన వేడి గాలులు వీయనున్నట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47°C కి కూడా చేరే అవకాశం ఉందని ఈ రోజుల్లో వడదెబ్బ తగిలే అవకాశం చాలా ఎక్కువని ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,మధ్యాహ్నం ప్రయాణాలు వీలైనంత వరకునివారించాలనిహెచ్చరించింది.హైదరాబాద్‌లో ఈ రోజుల్లో ఉష్ణోగ్రతలు 42-44°C ఉంటాయని, అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది.

## హుజరాబాద్‌లో హనుమజ్జయంతి సందడి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 12 :** హనుమజ్జయంతిని పురస్కరించుకొని మంగళవారం హనుమాన్ దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. హనుమాన్ దీక్ష దారులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 40 రోజులుగా దీక్షలు చేస్తున్న భక్తులు దేవాలయాల వద్ద పూజల అనంతరం దీక్షలు విరమించారు.అలాగే పుణ్యక్షేత్రాలైన వేములవాడ కొండగట్టుకు తరలి వెళ్లారు. హుజురాబాద్ పట్టణంలోని పాత హనుమాన్ దేవాలయం తో పాటు పాటి మీది హనుమాన్ దేవాలయం లో భక్తులు పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా, ఆంజనేయ దండకం పఠించారు. దీక్షా దారులతోపాటు ఇతర భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హనుమజ్జయంతిలో అర్చకులు అవధానుల భాస్కర్ శర్మ, సురేందర్ రావు, పాటి మీటి హనుమాన్ దేవాలయ చైర్మన్ గందె శ్రీనివాస్ రాధిక,అర్చకులు తిరుమల్, ప్రదీప్, రాహుల్,నందు, కౌన్సిలర్లు సందమల్ల పుణ్య బాబు,వర్ధినేని రవీందర్రావు, మనోజ్, అపరాజ ముత్యం రాజు, కొండ్ర జీవిత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాషాయమైన కొండగట్టు

**మొదటి పేజీ తరువాయి...** ప్రబంధ పారాయణము, విశేష అభిషేకము, తులసి అర్చన, సహస్ర నాగవల్లి అర్చన, హోమము, మహా పూర్ణాహుతి, స్నవన తిరుమంజనము, ఉయ్యాల సేవ, మంత్ర పుష్పము, మహా నివేదన, కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆరాధన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము అమ్మవారికి కుంకుమార్చన, ఒడి బియ్యం, సహస్ర దీపాలంకరణ, గరుడ వాహన సేవ, మంత్రపుష్పము, సామూహిక భజన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....

ప్రతి సంవత్సరం హనుమాన్ పెద్ద జయంతికి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈసారి కొడిమ్యాలకు చెందిన తారక రామ కళా నిలయం కళాకారుల వీరాంజనేయ యుద్ధ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది.

## ఘనంగా హనుమాన్

**మొదటి పేజీ తరువాయి...**వీరి కుటుంబం ఆలయానికి అంకిత భావం తో పనిచేస్తూ ఆలయ అభివృద్ధి కి పాటుపడుతుందని, ఆలయం చిన్న తిరుపతిని తలపించేలా అభివృద్ధికి పాటు పడ్డారని అర్చకుడు రమేశ్ నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దాతలు నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ

# వేగవంతంగా పూర్తి చేయాలి

**-అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి**

**-హమాలీల కొరత రాకుండా చూడాలి**

**-సీఎం రేవంత్ రెడ్డి మొక్కజొన్న, ధాన్యం**

**-కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం**

**-హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల, మే 12 :** ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వచ్చే ప్రతికూల వార్తలకు రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు.ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచిన ట్లు తెలిపారు. డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

## అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం ప్రాధాన్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, మే 12:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నుండి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలలో ప్రభుత్వం ప్రాధాన్యం కల్పి స్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని గుడేటి సంఘం భవనంలో 40 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను,98 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 98 లక్షల 11వేల లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు, అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సేవలు 10 లక్షల వరకు పెంచిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతున్నాయి.మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్,కమిషనర్ మనోహర్, తహసిల్దార్ నాగర్జున ,వైస్ ఛైర్మన్ సౌజన్య ,పంచాయతీ అధికారి సుష్మా, , కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్,ఎలిగేటి లతీక, మాజీ ఛైర్మెన్ మోర హనుమండ్లు,సీనియర్ నాయకులు రాజి రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,అనిల్,పడిగేల రవీందర్ రెడ్డి, బెజ్జంకి మోహన్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చుడాలి

**-ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (12) :** హరితహారం కోసం నర్సరీ లో పెంచుతున్న మొక్కలు ఎండి పోకుండా చుడాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని యమపూర్ గ్రామంలో నర్సరిని,ఉపాధి హామీ పనులను ఎంపీడీవో గణేష్ పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పనులను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నర్సరీలో గల మొక్కలను ఎండి పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు ,ఉపాధి హామి పనులను నాణ్యతతో నిర్వహించాలని, కూలీలందరికీ ఓ ఆర్ ఎస్ పాకెట్స్, మజ్జిగ పాకెట్స్ , ఎండ తీవ్రత నుండి రక్షణ కొరకు టవల్స్ లను పంపిణీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా పనులు సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనుక నాగేశ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**-మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగుచేయాలి**




**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 12 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మంగళవారం కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ రైతులు యూరియాను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు పంట మార్పిడిని కొనసాగిస్తూ మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయాలని సేంద్రియ వ్యవసాయాన్ని కొంతభాగంలో అయినా చేపట్టాలని తెలిపారు అలాగే నీటి యాజమాన్యం వరిలో పంట అవశేషాలను తగుల బెట్టకుండా కలియదున్నడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు మండల వ్యవసాయాధికారి ఆర్. నాగమణి మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ వినియోగం లోతు దుక్కులు చేయడం వల్ల భూసారానికి కలిగే లాభాలను వివరించారు హెచ్ఈవో బి. అన్వేష్ మాట్లాడుతూ కూరగాయల సాగు మల్చింగ్ సబ్సిడీలు ఆయిల్ పామ్ సాగు మార్కెటింగ్ మరియు ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు ఏఎంసీ చైర్మన్ పి. అంజిరెడ్డి రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఆర్. శ్రీహరి పి. నరేష్ ఆత్మ మెంబర్ జి. హనుమక్క రైతులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :**

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రత్యేక శిక్షణా తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరాశ నిస్పృహలకు లోను కావొద్దని, నేను కూడా పదవతరగతి పరీక్షల్లో రెండు సబ్జెక్టులు తప్పానని, ఉపాధ్యాయుల ప్రోద్బలంతో, ఆత్మ విశ్వాసంతో మళ్లీ పాస్ అయి, ఈ రోజు జనాలు అందరూ మెచ్చే వైద్యుడిగా, శాసనసభ్యుడిగా మీ ముందున్నానని తెలుపుతూ, పిల్లలందరూ ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయా సబ్జెక్టుల్లో ఉన్న మెళకువలు నేర్చుకొని, ఆత్మవిశ్వాసంతో పదవ తరగతి పరీక్షలు రాసి పాస్ అయి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కార్యక్రమం పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని, పిల్లలం దరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల అర్బన్ మండల విద్యాధి కారి చంద్రకళ, జగిత్యాల గ్రామీణ మండల విద్యాధికారి గంగాధర్, ధరూర్ క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** యువత హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణం విద్యానగర్ లోని కార్యాలయంలో సమావేశమైన నాయకులు హిందూ బంధువులకు, భక్తులకు, హనుమాన్ స్వామీజీలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు మాట్లాడుతూ హనుమంతుడు బలం, భక్తి, సేవ, ధైర్యానికి ప్రతీక అని నేటి యువత కూడా హనుమంతుడిని ఆదర్శంగా తీసుకుని దేశం పట్ల భక్తిని, సమాజానికి సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, సింగం




గంగాధర్, కె ఆర్ కృష్ణ, బాశెట్టి దుబ్బరాజం, సిరిపురం గంగారం, నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాల ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కుల మహిళలు,గౌడ కుటుంబ సభ్యులు,మంగళవాయిద్యాల నడుమ బోనాలను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు అందరూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులస్తులందరూ ఐక్యమత్యంతో, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ వేడుకను జరుపుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్ద మనుషులు ,సభ్యులు, గౌడ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన అబ్దుల్ జాకీర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 12 :** కోరుట్ల నియోజకవర్గంలోని మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ను పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా 7వ వార్డులో ఉన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వాటిపై వెంటనే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జాకీర్తో పాటు రాజగోపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద క్రీడాకారుడికి ఆర్థిక సహాయం




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థి బంద్ర అజయ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ క్రీడాపోటికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అజయ్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బంది తలె త్తడంతో విషయంతెలుసుకున్న వెల్గటూర్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మోడల్ స్కూల్ కు వెల్లి క్రీడాకారుడు అజయ్ కు 2 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర స్థాయి బేస్ బాల్ కు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమాజీసర్పంచ్ మెరుగు మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,వెళగందుల సంతోష్,బొడ్డు సంతోష్, పీఈటి కొప్పుల గంగాధర్, జక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుకు రెండు రోజుల జైలుశిక్ష

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 12 :** పెద్దపెల్లి జిల్లా గోపాలరావుపేటకు చెందిన శనిగారపు రాకేష్ డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడగా అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు.ఈ సందర్భంగా శనిగారపు రాకేష్కు న్యాయమూర్తి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో రాకేష్ పట్టుబడ్డాడు. పరీక్షలలో అతడు నిర్దేశించిన మోతాదుకు మించి,200కు పైగా ఆల్కహాల్ సేవించినట్లు గుర్తించారు. దీంతో ధర్మపురి పోలీసులు అతడిని ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, మెజిస్ట్రేట్ మంగళవారం రాకేష్ కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.తీర్పు అనంతరం మెజిస్ట్రేట్ ఆదేశాల వె రకు రాకేష్ జగిత్యాల సబ్ జైలుకు తరలించినట్లు ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన నూతన డిజిపి సి.వి ఆనంద్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ మంగళవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 12 :** ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండాలోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పలు అంశాలను ఆమోదించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకొని ఆమోదించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావ్, వైస్ చైర్మన్ ఇందరపు రామన్న కౌన్సిల్ సభ్యులు, అయ్యోరి వేణు, సంఘనబట్ల సంతోషి, కొమిరెల్లి పవన్, వంకుడొతు విజయ్ బాబు, జింజిరికాని సువర్ణ, వీరవేణి నాగలక్ష్మి, సంగి ఆనంద్, జక్కు పద్మ, చుక్క సంధ్య, చిపిరిశెట్టి రాజేష్, వేముల రమాదేవి, ఒజ్జల లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 12 :** ధర్మపురి మండలంలో వడ్ల కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యం కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ ధర్మపురి మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యంతో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొద్ది రోజుల లో వర్షాలు పడే అవకాశం ఉన్నాయి కాబట్టి ధాన్యం తడిసి రైతులు పెద్ద మొత్తంలో ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. హమాలీలు, తార్పాలిన్లు, రవాణా వాహనాల కొరతతో పాటు కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుందని ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్, తిరుమందా సత్యనారాయణ, కార్యదర్శులు ఉయ్యాల వెంకటేష్, పోతంశెట్టి శేఖర్, బీజేవైఎం నాయకులు కోడిగంటి కిరణ్, పులిశెట్టి మహేష్, ఎద్మల శ్రీనివాస్ రెడ్డి, చిన్నోజి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కోరిన మైనార్టీ నాయకులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** ముస్లింలకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు జగిత్యాల పట్టణ మైనార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 30 మాసాలు గడుస్తుందని, ఇప్పటి వరకు భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టులకు ముస్లింలు, మైనార్టీలకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడైన మీర్ ఖాజీం అలీకి రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో డైరెక్టర్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షరఫోద్దీన్, అబ్దుల్ జలీల్, సలీం అబిద్, ఖాజా లియాఖత్ అలీ మోహసీన్, ఖాజీ మక్సూద్ అలీ మతీన్, సుమేరోద్దీన్,ముజాహిద్ ఆదిల్, కౌన్సిలర్లు రజీ ఉద్దీన్, అయ్యూబ్ ఖాన్, షేక్ నజీర్ అహ్మద్,ఇర్ఫాన్ జాఫర్ రషీద్, అమీరోద్దీన్, అబ్దుల్ రహేమాన్, ఆరీఫ్ హుస్సేన్,రియాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరల అభ్యున్నతికి పోరాడిన వారికి చైర్మన్ పదవి ఇవ్వాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 12 :** వడ్డెర కులస్తుల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర-కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లపు శంకర్ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర సంక్షేమానికి ఎటు వంటి కృషి చేయని గుంజ రేణుకకు పదవి కేటాయించారని, ఆమె ఎన్నడు వడ్డెర జాతి కొరకు పోరాటాలు చేయ లేదని పేర్కొన్నారు.వడ్డెర సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర జాతి అభ్యున్నతి కోసం సరైన వ్యక్తిని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సంపంగి రవి,పిట్ల రాజు,ఉప్పల శివ, సంపత్,అలకుంట సమ్మయ్య,పల్లపు రాజకుమార్,గోగుల మల్లయ్య, నరసింహ,కుమార్ పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** యువతకు ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్ సిఈటిఐ ట్రైనింగ్ సెంటర్ను గొల్లపల్లి రోడ్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్సెటిఐ ట్రైనింగ్ భవనానికి ధరూర్ క్యాంపులో స్థలాన్ని కేటాయించామని, యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని, టాటా గ్రూప్ తో కలసి అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ను ప్రారంభించామని తెలిపారు. వృత్తి నైపుణ్య సర్టిఫికేట్ కల్గిన నిరుద్యోగులకు అపార ఉద్యోగ అవకాశాలు వస్తాయని, బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యూబిఐ జోనల్ హెడ్ రవీందర్ బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్, జీఎం రీజినల్ హెడ్ అరుణ సవిత, అసిస్టెంట్ జీఎం శ్రీలత, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ బాబు, యూబిఐ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ మోతె రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 61 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను, 89 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకంలో భాగంగా మంజూరైన 89 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా అమలు అవుతున్నాయని, ఉచిత కరెంట్, ఫ్రీ బస్సు , సన్న బియ్యం పథకాలతో పాటు పేద మధ్యతరగతి ప్రజల కల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలు కల్పన చేస్తామని మాజీ మంత్రి వారికి ఉగాది పండుగ బూరెలు తినిపిస్తానన్నారని కానీ డబల్ బెడ్ రూం ఇండ్ల ను పట్టించుకోలేదని, కాంగ్రెస్తో కలిసి పనిచేసి 34 కోట్ల తో మౌలిక సదుపాయాలు కల్పన చేస్తామన్నారు.జగిత్యాల నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందని, మరో 2వేల ఇండ్లు త్వరలో మంజూరు చేస్తామన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రితో కలిసి పనిచే వస్తున్నానని ప్రజల మద్దతు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రామ్మోహన్, షాదాబ్ హకీమ్, నాయకులు బండ శంకర్, గట్టు సతీష్, గిరి నాగభూషణం, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, సురేందర్ రావు, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, ముస్కు ఎల్లారెడ్డి, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి

### -జిల్లా పాలనాధికారి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 12 :** వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని జిల్లా పాలనాధికారి భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం పట్టణంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని పాలనాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటించి వారి వివరాలు, జీవిత లక్ష్యాలు ఏంటో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వేసవి శిబిరంలో ఆటలు, పాటలు, యోగ, నృత్యాలు ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తారని వివరించారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వేసవి శిబిరాలతో పిల్లల నైపుణ్యాల పెరుగుదలతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, అందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తారని, అధైర్య పడవద్దని ప్రోత్సహించారు. ఆయా సబ్జెక్టులు శ్రద్ధగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఎటువంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. వారి భయాలు, సందేహాలు తొలగించి, వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొడుకును తక్షణమే అరెస్టు చేయాలి

### -కఠినంగా శిక్షించాలి
### - బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ పెద్దపల్లి మే 12 :** కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కొడుకు బండి భగీరథ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. మంగ ళవారం పెద్దపల్లి కమాన్ రోడ్డు లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో దాసరి ఉష మాట్లాడుతూ ఒక తండ్రిగా తన కుమారుడిని క్రమశిక్షణ తో పెంచడంలో బండి సంజయ్ పూర్తిగా విఫ లమయ్యారని విమర్శించారు. గత కొన్ని నెలలుగా ఆ బాలికను వేధింపులకు గురిచేస్తున్నా, నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో కేసు నమోదు చేయడానికి పోలీసులకు మూడురోజులు పట్టడం సిగ్గుచేటన్నారు. పోక్సో కేసు నమోదైనప్ప టికీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేయ కుండా కాలయాపన చేస్తున్నారని,చట్టం ఎవరికైనా ఒక్కటేనని ఆమె స్పష్టం చేశారు.బాధితురాలి తల్లిదండ్రు లను పిలిపించి భయభ్రాంతులకు గురిచేస్తూ, కేసు వెనక్కి తీసుకోవాలని బండి సంజయ్ బెదిరింపులకు పాల్పడటం ఆయన అధికార గర్వానికి నిదర్శనమని ఉష ఆరోపించారు.నిందితుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్ను కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చాల ని,విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆయన వెంటనే తనపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం లో జోక్యం చేసుకుని,నేరస్తుడు ఎంతటి వారైనా వదలకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ సే బేటీ బచావో అనే పరిస్థితి నేడు దేశంలో నెలకొందని, తెలంగాణ ఆడబిడ్డలకు రక్షణ కల్పించే వరకు తమ పోరాటం ఆగేదిలేదని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో బీసీ జేఏసీ మహిళ కన్వీనర్ సిరవేణ స్వప్న, రామిళ్ళ శారద,, అరుణ, శారద, రాజమ్మ, మొలుమూ రి శేఖర్, అబ్దుల్ మాలిక్, భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా

### -15 ఏళ్లుగా భయంతో బతుకుతున్న కుటుంబం
### -ఇంటికి గజం దూరంలో 200 KVA సామర్థ్యం గల డబుల్ ట్రాన్స్ఫార్మర్ల డి.పి.



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముష్కం విజయ్ గౌడ్ కుటుంబం గత 15 సంవత్సరాలుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నీడలో ప్రాణభయంతో జీవిస్తోంది. ఇంటికి ఒక గజం దూరం,స్లాబ్ కి జానెడు దూరం లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ డి.పి. పైన రెండు ట్రాన్స్ఫార్మర్ లు ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ కి 100 ఖవా ల కెపాసిటి కలదు. ప్రమాదకరంగా ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ ల కారణంగా చిన్నపిల్లలు, మహిళలు ఉన్న ఆ కుటుంబం ప్రతి క్షణం ఆందోళనతో గడుపుతోంది.గల్ఫ్ దేశంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న విజయ్ గౌడ్ "నా పిల్లలకు... నా భార్యకు ఏ క్షణంలోనైనా ప్రమాదం జరుగుతుందేమో" అనే భయంతో మానసిక వేదన అనుభవిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులకు , విద్యుత్ శాఖ అధికారులకు, సంబంధిత యంత్రాంగానికి ఎన్నోసార్లు వినతిపత్రాలు అందజేసినా, ఇప్పటి వరకు అధికారులు స్పందించకపోవడం అదికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రాష్ట్ర మానవ హక్కుల సంఘం యూత్ జనరల్ సెక్రటరీ హరీష్ తీవ్రంగా ఖండించారు. అలాగే వర్షాకాలం, విద్యుత్ లోపాలు, స్పార్కింగ్ వంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందనీ, ప్రమాదం జరిగిన తర్వాత పరామర్శలు, హామీలు ఇవ్వడం వల్ల ప్రాణాలు తిరిగి రావని, ఒక అమాయక కుటుంబం ప్రమాదంలో పడకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ అత్యంత ప్రమాదకర పరిస్థితిని గుర్తించిన రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ సెక్రటరీ మారుపాక హరీష్ వెంటనే స్పందించి, ఎన్డీపీసీఎల్ ఎల్లారెడ్డిపేట్ ఏ.ఏ.ఇ. ఏ.డీ.ఇ తో మాట్లాడి వినతిపత్రం అందజేశారు. "ప్రజల ప్రాణ భద్రత విషయంలో అధికారుల నిర్లక్ష్యం అసలు సహించరానిది. ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుంది" అని హెచ్చరించారు.అధికారిక యంత్రాంగం ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన స్పందించి, ముష్కం విజయ్ గౌడ్ ఇంటి పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ను వెంటనే మరోచోటుకు మార్చి కుటుంబాన్ని కాపాడాలని మారుపాక హరీష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భీమ్ యూత్ చీఫ్ సెక్రటరీ మిదిదొడ్డి అనిల్, సెక్రటరీ మారుపాక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (రామగిరి) మే 12 :** రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించు కొని గ్రామంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో లొంక కేసారం తొలి సర్పంచ్ ఎండి మంజూరు పాల్గొని దీక్షపరులకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దీవెనలు గ్రామ ప్రజలు పై పాడిపంటలతో పిల్ల పాపలతో సుఖశాంతులతో చల్లంగా ఉండాలని ఆంజనేయ స్వామిని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ వీరబోయిన శ్రీనివాస్ , వార్డు సభ్యులు నామని రామ్మూర్తి, ఎగ్గం మల్లేశ్వరి- సదయ్య,బండి లక్ష్మి -శంకరయ్య, ఎండి. జాఫర్, ఎండి. రసమల్ల రాజమౌళి,ఆరిఫ్ ఓజ సురేష్, ఓదెలు,శ్రీనివాస్, బోయిని శ్రీధర్, జాగరి మహేష్, బోయిని కుమార్, ముసలి రమేష్, గెల్లి రాజు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడ్ల జోగి రెడ్డికి కన్నీటి వీడ్కోలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్,మే12 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్ర గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీ,బిజెపి సీనియర్ నాయకులు ఎడ్ల జోగిరెడ్డి(61) గత సోమవారం హైదరాబాదు లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, మంగళవారం స్వగ్రామం తిమ్మాపూర్ లో ఆయన భౌతిక గాయాన్ని సంద ర్శించి,ఘన నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి,తీవ్ర సంతాపం వ్యక్తం చేసి,చివరి మజిలీ అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామ కృష్ణా రావు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఓరుగంటి ఆనంద్,కనకం కుమారస్వామి,సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,వివిధ పార్టీల నాయ కులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,సింగిరెడ్డి స్వామి రెడ్డి,గుజ్జుల రవీందర్ రెడ్డి, దుంద్ర రాజయ్య,మాతశీగి లక్ష్మ ణ్, రావుల రమేష్,నరహరి జగ్గారెడ్డి, సుగుర్తి జగదీశ్వర చారి,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,ఉప్పు రవీందర్,కలర్ సత్తన్న లతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,కార్యక ర్తలు,తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన మున్సిపల్ అధ్యక్షురాలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 12 :** బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో రూ 5 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ అధ్యక్షురాలు దావా స్వాతి రమేష్ బాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాలి సుమలత శ్రీనివాస్, 10వ వార్డు కౌన్సిలర్ దీకొండ పద్మావతి తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 12 :** ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలలో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టిసంకీర్త్అధికారులకు సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్,సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు.జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు,ప్రజలకు అందుతున్న సేవలపైప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధినిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ,వారి సమస్యలను వేగవంతంగా,పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన బండి భగీరథ్‌ను అరెస్ట్ చేయాలి

**- కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి**

**-డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్**

**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 12 :** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి భగీరథును అరెస్టు చేయాలని డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ హాజరై మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్బాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ విషయంలో ఎందుకు స్పందించడం లేదనీ,ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉందనీ నిడదీశారు.ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరథ పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలనీ ప్రశ్నించారు.బీజేపీ పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను



మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.బండి సంజయ్ కు నీతి, నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలనీ అన్నారు.బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం చేసే రాజకీయాలు ఇక్కడ నిరూపించుకోవాలనీ సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య ,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భువన సుందర్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి వెంకీ యాదవ్ , లక్ష్మి పరమేశ్వరి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న, హఫీజ్, రాధా, ప్రేమ్ కుమార్, నాగరాజు ,కిషోర్ , బిక్షపతి పొనగంటి శీను, పైడిపల్లి రమేష్, నారాయణ, బొతు రాజేష్ బొతు రమేష్ ధరావత్ శారద తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పాలీసెట్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 12 :** మంచిర్యాల జిల్లా పరిధిలోని బెల్లంపల్లి, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ కోఆర్డినేటింగ్ కేంద్రాలలో ఈ నెల 13న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బిటిఈటి, హైదరాబాద్)ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026 పాలీసెట్ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలీసెట్ కోఆర్డినేటర్ అండ్ మెంటార్ డాక్టర్ ఎం. దేవేందర్ సోమవారం రాత్రి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం,మెడికల్ సహాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.కట్టిన పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షలను పారదర్శకంగా,మాల్ ప్రాక్టీస్ రహితంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, అబ్జర్వర్లను,సాంకేతిక విద్యాశాఖ అధికారులను నియమించినట్లు చెప్పారు.బెల్లంపల్లి కోఆర్డి మీటింగ్ కేంద్రం లో మొత్తం నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేయగా 1171మంది



విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.

**బెల్లంపల్లి కోఆర్డినేటింగ్ కేంద్రం**

3001ప్రభుత్వజూనియర్ కళాశాల (బాలికలు) లో343 మంది, 3002 ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో 408 మంది, 3006 జెడ్ పి హెచ్ ఎస్ బజార్ ఏరియా బెల్లంపల్లిలో 240 మంది,3008 జడ్పిహెచ్ఎస్ (బాలికలు) లో180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి కోఆర్డినేటింగ్ కేంద్రంలో 1257 మంది బాలురు, 1107 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

**కొమురం భీం ఆసిఫాబాద్ కోఆర్డినేటింగ్ కేంద్రంలో**

5005 బెందార ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళ) లో 252 మంది, 5002 తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల (బాలురు) లో 332 మంది,5004 మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో 240 మంది, 5010 తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 240 మంది, మొత్తం 1064 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.

**మంచిర్యాల కోఆర్డినేటింగ్ కేంద్రం నుండి**

3301 సింగరేణికాంగ్రెస్ పాలిటెక్నిక్ (బ్లాక్ ఏ)లో 571 మంది, 3304 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 288 మంది, 3305 జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది, 3307 ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చెన్నూరు రోడ్డు,సాయికుంటలో 192 మంది,3309 జెడ్‌పిహెచ్ఎస్ (బాలికలు)లో 264 మంది, 3310 గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 192 మంది, 3317 శ్రీచైతన్య హై స్కూల్ లో 480 మంది, 3318 ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో 137 మంది, మొత్తం 2364 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీరిలో 1257 మంది బాలురు, 1107 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు.

**విద్యార్థులు పాటించాల్సిన సూచనలివే**

విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది.ఉదయం 11 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరు విద్యార్థులు తమ హాల్ టికెట్ ను వెంట తెచ్చుకోవాలి.బ్లూ/బ్లాక్ పెన్, హెచ్ బీ పెన్సిల్, రబ్బర్ వెంట తెచ్చుకోవాలి. మొబైల్ ఫోన్లు,స్మార్ట్‌వాచ్‌లు,కాలిక్యులేటర్లు,ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట ఉంచుకోవద్దు.ఓ ఎం ఆర్ షీట్ లో హెచ్ బి పెన్సిల్ తోనే బబుల్స్ నింపాల్సి ఉంటుంది.పరీక్ష పూర్తి అయ్యేవరకు పరీక్షా కేంద్రం హాల్ విడిచి బయటకు వెళ్ళవద్దు.

## నిరుపయోగంగా ధర్మకాంట

**-ధాన్యం తూకంలో ఇబ్బందులు పడుతున్న రైతులు**

**-కలెక్టర్ చర్యలు చేపట్టాలని వేడుకోలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోనీ గోదాముల వద్ద రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ధర్మకాంట నిరుపయోగంగా పడి వుంది.గత పది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బొప్పాపూర్ గ్రామానికి గోదాములు మంజూరు కాగా నిర్మాణానికి ప్రభుత్వ భూములు లేకపోవడంతో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అతి తక్కువ ధరకు గోదాముల నిర్మాణం కోసం భూములు ఇచ్చారు.గోదాముల వద్ద రైతులు ధాన్యం తూకం వేయుటకు రెండు సంవత్సరాల క్రితం ధర్మకాంట కూడా ఏర్పాటు చేశారు.ధర్మకాంట నిర్మించిన కొంత కాలం నుండి ఉపయోగంలో లేక ఆది శిథిలావస్థకు చేరుకుంది. నిరుపయోగంగా ఉన్న ధర్మకాంటను ప్రభుత్వ అధికారులు,నాయకులు చొరవ చూపి ఉపయోగం లోకి తీసుకు రావాలని ఆర్కే ప్రొడక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాలా జిల్లా సెక్రెటరీ బండి పర్శరాములు యూత్ ప్రెసిడెంట్ హరీష్ చైర్మన్ శ్రవణ్ ప్రెసిడెంట్ సురేందర్ గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 12 :** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్ స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ జన్మ దినోత్సవము సందర్భంగా ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య,గడప శేఖర్,సిరిపురం శ్రీనివాస్,సల్ల మల్లేశం,బూట్లకరుణాకర్, రాజేంద్రప్రసాద్,రాజిరెడ్డి,సుధాకర్ రెడ్డి,మృత్యుంజయం,కొట్టాల శ్రీనివాస్ , చిందం అంజి,చిందం మహేష్ కాలనీ ప్రజలు,మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సోమనపల్లి సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 12 :** ప్రభుత్వంఅత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో జాప్యంపై చెన్నూర్ మండలం సోమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోకల మల్లేష్ కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు .రాష్ట్రంలోని 119నియోజకవర్గాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి, మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మండలం సోమన్‌పల్లి గ్రామ పంచాయతీలో మంజూరు చేసి పాఠశాల నిర్మాణానికి తగినంత నిధులను విడుదల చేస్తుందని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై సరైన వివరణ కోరుతూ నోటీసుజారీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో వివరణ అందించని పక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 37(5) చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 12 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మకుర్-ఆత్మనగర్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి సన్నాయిల మేళాలతో పుస్తె మట్టలు తలంబ్రాలను వేడుకలు జరిపి కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల మధ్య వైభవంగా జరిపారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన వితరణ జరిపారు.దీనికి ముఖ్య అతిథిగా బిజీపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.ఇందులో సంఘ సభ్యులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక మే 12 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన మధ్యబోయిన రాజమల్లు తల్లి ఇటీవల అనారోగ్యంతో వావిలాల గ్రామంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయనతోపాటు వీణవంక జమ్మికుంట మండల నాయకులు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావేద్, కే డి సి సి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేష్,దాసారపు రాధాకృష్ణ,తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక




**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, మే 12 :** 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు.3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన పరిశీలించి, గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కేటగిరీలో సీట్లకు తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించారు.ఈ సందర్భంగా 3వ తరగతికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి, 5వ తరగతికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, 8వ తరగతికి ఒక అబ్బాయిని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులకు త్వరలో కౌన్సిలింగ్ నిర్వహించి, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం ప్రవేశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలి

**-హుజూరాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని**
**-పదో తరగతి రెమెడియల్ తరగతులను సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ సుహాసిని**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 12 :** పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలని మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల రెండో రోజైన మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో హెడ్ మిస్ట్రెస్ మేరీ శోభారాణి అధ్యక్షతన జరిగిన రెమిడీయల్, డెవలప్మెంట్ డే కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని హుజురాబాద్ జమ్మికుంట వీణవంక, ఇల్లందకుంట మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫెయిల్ అయిన 29 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మాత్రమే ఫెయిల్ అయ్యారని ..కానీ జీవితంలో కాదని ..దీన్ని గుర్తుపెట్టుకుని నిరుత్సాహ పడకుండా పట్టు వదలకుండా చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. పరీక్షలు కూడా.. ఒక ఆట లాగానే చూడాలని సీరియస్ గా తీసుకోవద్దని, క్రికెట్లో ప్రతి మ్యాచ్ను జట్టు గెలవలేదని, కొన్ని మ్యాచ్లు ఓడాల్సి వస్తుందని, క్రీడాకారులు ఓటమితో కృంగిపోరని మళ్ళీ ఆడి గెలుస్తారని గుర్తు చేశారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలు రాయాలని, ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఫలితాల అనంతరం అందరినీ సన్మానిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని,రెమిడీయల్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని, తద్వారా విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోకుండా ఉంటారని అన్నారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ..రెమీడియల్ తరగతులు మంగళవారం నుండి జూన్ మూడో తేదీ వరకు వరకు 23 రోజులు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరై పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంఈఓ హేమలత ,ఇల్లంతకుంట ఎంఈఓ రాములు, ఉపాధ్యాయులు జయ, లక్ష్మణ్,రాజిరెడ్డి రాధిక,సురేందర్, రవీందర్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి సర్కారు పెద్దపీట : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 12 :** బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండలానికి సంబంధించిన 73 మందికి కళ్యాణ లక్ష్మి,51 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రస ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అందుకే ఆ దిశగా కృషి సాగిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 25 పర్యాయాలుపర్యాయాలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిందని ఆయన చెప్పారు. 25వ విడతలో శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 51 మందికి 13,48,000 రూపాయల విలువ చేసే చెక్కులను ఇప్పుడు పంపిణీ చేసినట్టు ఆయన వివరించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేఖ, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రభాకర్ మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డిసిసి కార్యదర్శి గట్టు తిరుపతి, మండల సర్పంచ్ ఫోరం చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం చైర్మన్ గొట్టే మధు, సర్పంచులు చింతిరెడ్డి పద్మ, రాజేంద్రప్రసాద్, వినోద్, దుర్గం సుజాత - తిరుపతి, పార్టీ నాయకులు మొలంగూరు సదానందం, ఏ రమేష్, ఖాజా, మధుకర్, జనగాం రాజయ్య,ఆడెపు అజయ్, షారుక్,పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ పరువు తీసిన నీట్ క్వశ్చన్ పేపర్ లీక్

**-తెలంగాణ రాష్ట్ర గోర్ సేన మీడియా వింగ్ సయోజక్ గూగులోతు రవిలాల్ నాయక్**
**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంట్ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ భూక్య గజన్ లాల్ నాయక్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ, దేశవ్యాప్తంగా పరీక్ష రద్దు చేయడం వెనుక కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కనిపిస్తోందని తెలంగాణ రాష్ట్ర గోర్ సేనమీడియావింగ్‌సయోజక్ గూగులోత్ రవిలాల్ నాయక్ ఆరోపించారు.లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో ఆశలతో ఎంట్రన్స్ టెస్ట్ రాయగా.. కొందరు చేసిన పనికి వారంతా ప్రభావితులవు తున్నారని వాపోయారు. దేశవ్యాప్తంగా దాదాపు 22లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీ అత్యంత ఆందోళనకరమని తెలంగాణ రాష్ట్ర గోర్ సేనా మీడియా వింగ్ సయోజక్ రవిలాల్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్‌పరీక్ష రాశారని,అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటుచేసు కోవడం విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు

**విద్యావ్యవస్థ పరువు దిగజారిపోయింది..**

**భుక్య గజన్ లాల్ నాయక్**

కేంద్రంలో, రాజస్థాన్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడి పడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉండటం దురదృష్టకరమ న్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో, పారదర్శ కమైన పరీక్షా వ్యవస్థను నిర్వహించడం లో పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు.ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలు దేశ విద్యా వ్యవస్థ పరువును దిగజార్చాయని, ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నాం

**-రూ. 6 కోట్లతో సబ్బితం గౌరి గుండాల జలపాతం అభివృద్ధి**
**-పెద్దపల్లి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం**
**-రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రూ. 6 కోట్లతో గౌరి గుండాల జలపాతం అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి అనంతరం మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశం సబ్బితం జలపాతం అని ఇది పెద్దపల్లి మండలం, సబితం గ్రామం సమీపంలో గట్టు సింగారం కొండల నుండి ఉద్భవించి, వర్షాకాలంలో (జులై నుండి నవంబర్ వరకు) ఆకట్టుకునేలా ప్రవహిస్తుంది. పెద్దపల్లి నుండి 15 కి.మీ దూరంలో ఉన్న ఈ జలపాతం, స్థానికంగా "గౌరీ గుండాలుగా పిలవబడుతూ, దట్టమైన అటవీ ప్రాంతంలో సందర్శకులను ఆకర్షిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం రూ. 6 కోట్లతో జలపాతం అభివృద్ధి చేయడం జరుగుతుందని గత పాలకులు ఈ జలపాతాన్ని ఎన్ని సార్లు సందర్శించిన తట్టెడు మట్టికూడా తీసిన పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత రూ. 6 కోట్లు వెచ్చించి అభివృద్ధి పరుస్తున్నామని అవసరమైతే జలపాతం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చూపిస్తామని తెలిపారు. సబితం జలపాతాలు వర్షాకాలంలో గట్టుసింగారం కొండల నుండి నీరు ఉప్పొంగి ప్రవహించడంతో జలపాతాలలాగా మారి అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. దీనిని సందర్శించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకంగా ఆహ్లాదకరంగా తీర్చేందుకు జలపాతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్ రా మెటీరియల్ తయారీ అవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి ముడి సరుకులు తయారు చేసి టైల్స్, దారం వాటికి ఉపయోగిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఈ యూనిట్ వలన పర్యావరణ కాలుష్యం తగ్గి పరిశుభ్రత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యూనిట్ మహిళా సంఘాల సభ్యుల ఆద్వర్యంలో పని చేస్తుందని, దీనికి గ్రామస్థులు అందరు సహకరించని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తహసీల్దార్,పర్యాటక అధికారులు గ్రామ సర్పంచులు, కొమ్ము సుజాత,నూనె సరోజన,మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య, మార్కెట్ చెర్మన్ కూర మల్ల రెడ్డి,పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు ఆదర్శం నర్సులు




**-ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**

**చురకలు విలేకరి, జగిత్యాల మే 12 :** సేవలకు ఆదర్శం నర్సులని,కోవిడ్ మహమ్మారిని దేశం నుండి తరిమి కొట్టడంలో ప్రధాన పాత్ర పోషించారని మెడికల్ కాలేజీ సూపరిండెంట్ డాక్టర్ కృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ సునీల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సామాజిక సేవకుడు జి. రాజ్ గోపాల్ చారిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12 మంది విశిష్ట సేవలు అందిస్తున్న చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ కే. శంకరమ్మ, గ్రేడ్ -2 నర్సింగ్ సూపరిండెంట్లు సీ. హెచ్. ఉమాదేవి, మీర్జా బిపాస,సత్యవతి లను, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు మేరీ కమల, కే. నాగమణి, ఏన్. జాక్వెలిన్, ఆర్. వరలక్ష్మి, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్లు కొండ సునీత, మయూరి, ఎల్. పుష్పలత,ఆర్. అనసూయ లను ఘనంగా సన్మానించి ఫ్లోరెన్స్ నైటింగేల్ పురస్కా రాలను సూపరేండెంట్ కృష్ణ మూర్తి, ప్రిన్సిపల్ సునీల్, ఉద్యోగ జేఏసీ నేత హరి అశోక్ కుమార్, ఆర్. ఎం. ఓ. లు శ్రీపతి, నరేష్ ల చేతుల మీదుగా అందజేశారు. సామాజిక సేవకుడు రాజ గోపాల్ మెమోంటోలు అందరజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరిండెంట్లు, నర్సింగ్ అధికారులు, నర్సింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు, మెడికల్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావు రాష్ట్రానికే వజ్రం లాంటివారు

**-ముఫ్తీ మోయిస్ శంజీ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,మే 12 :** తెలంగాణ రాష్ట్ర వెలమ అసోసియేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగ రావును నియమించినందుకు జామి యాతుల్ పూలే మాయే హింద్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, మెట్‌పల్లి బిస్మిల్లా మస్జిద్ ఇమామ్ ఖతీబ్ ముఫ్తీ మోయిస్ శంజీ ప్రత్యేకం గా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఇమామ్ ముస్లిం సొసైటీ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావుకు శాలువా కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఫ్తీ మోయిస్ శంజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్‌గా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న జువ్వాడి నర్సింగరావు సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను వెలమ అసోసియేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం అభినందనీ యమన్నారు. రాష్ట్రానికి జువ్వాడి నర్సింగరావు వంటి నాయకుల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి కుటుంబా నికి ప్రత్యేక గుర్తింపు ఉందని మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజాసేవను ఆదర్శంగా తీసుకుని ఆయన తనయులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ఎవరు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా వీలైనంత వరకు హాజరవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని అన్నారు.మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు రాజ కీయ ప్రస్థానం గ్రామస్థాయి నాయ కత్వం నుంచి ప్రారంభమై మంత్రివరకు ఎదిగిందని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలు ఇప్ప టికీ స్మరించుకుంటున్నారని చెప్పారు. అదే సేవాభావంతో జువ్వాడి నర్సింగ రావు కూడా ప్రజాసేవలో ముందంజలో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. ప్రజానాడిని అర్థం చేసుకుంటూ ప్రతి వర్గానికి చేరువవుతూ శుభకార్యాలు పూజా కార్యక్రమాలు పరామర్శలలో పాల్గొంటూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు ప్రేమగా "నర్సింగన్న" అని పిలుచుకుంటున్నారని ముఫ్తీ మోయిస్ శంజీ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తున్నారని కోరుట్ల రోడ్డుపై ధర్నా



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 12 :** కోరుట్ల పట్టణంలోని పెద్దగుండు వద్ద రామారావుపల్లెకు చెందిన రైతులు మంగళవారం ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన విధంగా కొనుగోళ్లు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు ప్రక్రియలో అధికారులు అనవసర సాకులు చెబుతూ రోజులు గడుపు తున్నారని ఆరోపించారు వర్షాలు పడే అవకాశం ఉండటంతో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి క్వింటాల్‌పై సుమారు 5 నుంచి 10 కిలోల వరకు కోత విధిస్తున్నారని రైతులు మండిపడ్డారు కష్టపడి పండించిన పంటకు సరైన ధర రావడం లేదని తూకాల్లో కూడా అన్యాయం జరుగుతోందని తెలిపారు వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా కారణంగా కొంతసేపు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు అధికారులు త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని రైతులు హెచ్చరించారు.



# నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**-తొర్తి అరవింద్, ఉపాధ్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గం**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 12 :** దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీ అత్యంత ఆందోళనకరమని యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాశారని, అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటుచేసు కోవడం విద్యార్థులు,



తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు .కేంద్రంలో మరియు రాజస్థాన్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉండటం దురదృష్టకర మన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో, పారదర్శక మైన పరీక్షా వ్యవస్థను నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలు దేశ విద్యా వ్యవస్థ పరువును దిగజార్చాయని, ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు.నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.